# పత్రికా ప్రకటన

తేదీ: 15.08.2022

ద్రావిడ విశ్వవిద్యాలయంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం వర్సిటీ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో వర్సిటీ ప్రాంగణంలో వైస్‌ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమంతటా ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ద్రావిడ విశ్వవిద్యాలయంలో సైతం కార్యక్రమాలు నిర్వహించగా.. సోమవారం హర్ ఘర్ తిరంగలో భాగంగా జాతీయ జెండాలను చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. ఎన్‌సీసీ క్యాడెట్ల ఆధ్వర్యంలో వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి గీతాలను ఆలపించారు.

ఈ సందర్భంగా ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ.... ఇదో పెద్ద సంబరమని.. ఈ రోజు చాలా పవిత్రమైనటువంటి దినమని అన్నారు. మనం ఎవరెస్టు అధిరోహించినా.. చంద్రుడిపై కాలు మోపినా.. అంగారకుడిపై అడుగు పెట్టినా.. అంటార్కిటికా యాత్ర చేసినా.. మొట్టమొదటగా రెపరెపలాడేది మువన్నెల జెండానే అని అన్నారు. మువ్వన్నెల త్రివర్ణ పతాకం భారతదేశాన్ని ఏకీకృతం చేసిందని, భారతీయ ఆత్మగౌరవాన్ని వెలుగెత్తి చూపిందన్నారు. భారతదేశాన్ని బ్రిటీష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ దేశంలోని చాలా భాగాన్ని తమ పరిపాలన క్రిందకు, కొన్ని రాజ్యాలను తమ ప్రభావం క్రిందకు తీసుకువచ్చారని, 19వ శతాబ్ది తొలి నాటికి వారి ఆధిపత్యం పూర్తిగా స్థిరపడిపోయిందన్నారు. 1858 వరకు భారతదేశ సార్వభౌమునిగా మొఘల్ పరిపాలకులే ఉన్నా 19వ శతాబ్ది తొలినాళ్ళ నుంచే వారి ప్రాభవం తగ్గుతూ వచ్చిందన్నారు. చివరకు 1857లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం జరిగి దానిలో సిపాయిలు, రాజులు ఓడిపోయాక 1858లో బ్రిటీష్ రాణి భారత సామ్రాజ్యధినేత్రి అయ్యాక దేశం బ్రిటీష్ పాలన కిందకి వచ్చిందన్నారు. బ్రిటీష్ పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారని, అల్లూరి సీతారామరాజు, కట్టపాండియన్ వీరబ్రహ్మ, ఝాన్సీలక్ష్మీభాయ్, చిత్తూరు చెన్నమ్మ, ఇలా చెప్పుకుంటూపోతే అనేక మంది ప్రాణ త్యాగాలతో ఈ స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని అన్నారు. ఇలా అందరి పోరాటాలను ఒకేతాటిపైకి తీసుకొచ్చి నేషనల్ కాంగ్రెస్ కమీషన్‌ను ఏర్పాటు చేసి అనేక పర్యాయాలు వారు సమావేశాలు నిర్వహించి మనం ఈ పరాయి పాలనకు ఎలా చరమగీతం పాడాలని మహాత్మా గాంధీ, సుభాష్‌చంద్రబోస్, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ లాంటి ఎందరో వేలాది మంది మహానుభావులు బ్రిటీష్ సామ్రాజ్యాలకు వ్యతిరేఖంగా పోరాడి వారి త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని అన్నారు.

ఈ వేడుకల్లో వర్సిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్‌రెడ్డి, ఈసీ మెంబర్ ఆచార్య ఎన్.సుశీల, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య అక్కుటర్ బాబు, పీఠాధిపతులు, శాఖాధిపతులు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**












DRAVIDIAN UNIVERSITY - KUPPAM
THE 75 GLORIOUS YEARS OF PROGRESSIVE
INDEPENDENT INDIA CELEBRATIONS
Har Ghar Tiranga Programme
Under
Azadi Ka Amrit Mahostav
from 01-08-2022 to 15-08-2022